APTEL /26/A1193

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 188 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 శనివారం 29 ఆగస్టు 2026 వెల : 05/-

### పచ్చదనం సంకల్పాన్ని నాగబాబు

## సమర్ధంగా నెరవేర్చాలి

- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
- రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్న పవన్
- ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళతారని వ్యాఖ్య



ఆగష్టు 28 : ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతలో ఆయన పూర్తి

మిగతా 2లో...

### వెలిగొండ నిర్వాసితులకు

# గుడ్‌న్యూస్..

## కటాఫ్ డేట్ దాటినా యువతకు రూ.2 లక్షల సాయం



మార్కాపురం, ఆగష్టు 28 : వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కూటమి ప్రజా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. కటాఫ్ డేట్ ముగిసినా అర్హులైన 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్థిక సాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రూ.169 కోట్లను ఆర్థిక సాయంగా అందించనున్నారు. గెజిట్ సహా, సోషియో ఎకనామిక్ సర్వేలో నమోదు కాని, అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అవార్డు పాస్ కాని యువతకు కూడా ఆర్థిక సాయం అందేలా చూడాలని సూచనలు చేశారు. ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టుల వద్ద భూములు, ఆస్తులు కోల్పోయిన వారందరికీ సాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో మొత్తం 1800 గ్రీవెన్సులు, పిటిషన్లను పరిశీలించి వారికి న్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2019 కటాఫ్ డేట్ నుంచి 2026 వరకూ 18 ఏళ్లు నిండిన యువతకు కూడా రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. నిర్వాసితులకు చెల్లించిన పరిహారానికి అదనంగా రూ.169 కోట్ల సాయంగా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవార్డులో లేని నిర్వాసితుల్ని గుర్తించి వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 7027 మంది నిర్వాసిత కుటుంబాలకు రూ.905 కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీని సర్కార్ అందించిన విషయం తెలిసిందే. 2019 కటాఫ్ డేట్ తర్వాత 18 ఏళ్ల నిండిన వారికి ఆర్థిక సాయం అందించేలా సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో వ్యవహరించారు. నిర్వాసితులకు నెల రోజులకు సరిపడా రేషన్

2 లో

### డీఎస్సీపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తా.. సిద్ధమా?..

## మంత్రి లోకేశ్ సవాల్



ప్రకాశం, ఆగష్టు 28 : ఒంగోలులో టీడీపీ కార్యకర్తలు, నాయకుల సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే తనకెంతో ఇష్టమన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు ఐక్యతగా పని చేస్తున్నారని తెలిపారు. ఒంగోలులో గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. అధ్వాన స్థితిలో రోడ్లు, ఎక్కడబడితే అక్కడ చెత్త ఉండేదన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వచ్చిన తర్వాతే ఒంగోలు రూపురేఖలు మారాయని చెప్పుకొచ్చారు. గొడ్డలి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం ఒక్క తాగునీటి ప్రాజెక్టు కూడా నిర్మించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కోట్ల రూపాయలు కేటాయించి వెలిగొండ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ఈనెల 31న వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నామని అన్నారు. 'ప్రభుత్వం ఉన్నా లేకున్నా.. మనం మన బలంపై ఆధారపడాలి. మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలపై దాడులు చేశారు. పార్టీ ఇప్పుడు వారికి అండగా ఉంది. హత్యకు గురైన చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాం. ఇచ్చిన హామీలు పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటూ వెళ్తున్నాం' అని వెల్లడించారు. 16 వేల ఊజ ఉద్యోగాలు ఇచ్చామని.. 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని అన్నారు. రాబోయే మూడేళ్లు డీఎస్సీ ఇస్తామని

2 లో

## పీజీ వైద్యులతో 24 గంటలకు మించి డ్యూటీ చేయించకూడదు..

అమరావతి, ఆగష్టు 28 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (AP Government) మరో కీలక నిర్ణయం తీసుకుంది. పీజీ వైద్యులను 24 గంటలకు మించి డ్యూటీ చేయించకూడదని ఆదేశించింది. నైట్ డ్యూటీ తర్వాత మరుసటి రోజు తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని సూచించింది. వారానికి ఒక రోజు పూర్తి సెలవు ఇవ్వాలని ఆదేశించింది. పూర్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసింది. లేకపోతే ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లపై చర్యలు చేపడతామని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ హెచ్చరించారు.

### పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ

## సమస్యలను పరిష్కరిస్తాం

రాజమహేంద్రవరం, ఆగష్టు 28 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తామని బీజేపీ రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఈ విశ్వ విద్యాలయంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఈ విశ్వవిద్యాలయం 30 ఎకరాల విస్తీర్ణంలో ఉందని వెల్లడించారు. రాజమండ్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల పనులకు ఈరోజు (శుక్రవారం)శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైస్

2 లో



## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి హామీ

- అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇళ్లు
- జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- మొదటి విడతలో 7,350 ఇళ్ల కేటాయింపు ప్రక్రియ
- 10 రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితా వెల్లడి
- విలువైన భూముల్లోనూ పేదల కోసం ఇళ్ల నిర్మాణం



హైదరాబాద్,ఆగష్టు 28 : తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2 లో

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి హామీ

స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో సైతం గృహాలను నిర్మించి అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాబోయే పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితాను కూడా ప్రకటించే అవకాశం ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను సేకరించి, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆయా ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు.

# వెలిగొండ నిర్వాసితులకు గుడ్‌న్యూస్.. కటాఫ్ డేట్ దాటినా యువతకు రూ.2 లక్షల సాయం

కిట్‌ను కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం: మంత్రి నిమ్మల

ఏ ప్రాజెక్టులోనూ ఇవ్వనంత భరోసా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాలని సీఎం ఆదేశించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మార్కాపురం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అర్హుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి 1800 గ్రీవెన్సులు వచ్చాయని, వాటిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. నేటి నుంచే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థికసాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వటంతో పాటు చివరి నిర్వాసితుడికి న్యాయం చేసేంత వరకూ ప్రక్రియ కొనసాగిస్తామని అన్నారు. నిర్వాసితులకు ఎక్కడా అన్యాయం జరిగిందన్న మాట లేకుండా చూస్తామని మంత్రి వెల్లడించారు. నిర్వాసిత కాలనీల్లోనూ మౌలిక సదుపాయాలను పూర్తి చేసి వారికి న్యాయం చేస్తామన్నారు. గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే డ్రామాలు ఆడారని విమర్శించారు. సూపర్ ఎల్ నినో పరిస్థితుల్లోనూ సమర్థంగా నీటి నిర్వహణ చేపట్టి డెల్టాలో పంటలకు నీరిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సమస్యలను పరిష్కరిస్తాం

ఛాన్సలర్ మునిరత్నం నాయుడు పాల్గొన్నారు. ఏపీ విభజన వల్ల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ విశ్వవిద్యాలయం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అంశంపై ఏపీ అసెంబ్లీలో ప్రస్తావించామని చెప్పారు. తమ ప్రభుత్వం విశ్వవిద్యాలయం అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించిందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.

# డీఎస్సీపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తా.. సిద్ధమా?.. మంత్రి లోకేశ్ సవాల్

ప్రకటించారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి ఒక శాపం ఉందని.. ఆయన నిజం చెప్తే తల వెయ్యి ముక్కలవుతుందని జ్యోతిష్యులు చెప్పారంటూ ఎద్దేవా చేశారు. 'జగన్... టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. పులివెందుల రమ్మంటే వస్తా.. లేదా తాడేపల్లి రమ్మంటే వస్తా. డీఎస్సీపై చర్చించడానికి నేను సిద్ధం .. నువ్వు సిద్ధమా?' అంటూ పదోసారి డీఎస్సీపై జగన్‌కు మంత్రి సవాల్ విసిరారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా లేకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంలో గ్రూపు 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని కోర్టు చెప్పిందన్నారు. ఈగోలు లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

# పచ్చదనం సంకల్పాన్ని నాగబాబు సమర్థంగా నెరవేర్చాలి

విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పెనమలూరు నియోజకవర్గంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి

## – రూ.2.15 కోట్లతో కోలవెన్ను--నెప్పల్లి లింక్ రోడ్డు పనులకు శంకుస్థాపన: ఎమ్మెల్యే బోడే ప్రసాద్



:ఆగష్టు 28(కంకిపాడు): కోలవెన్ను గ్రామంలో రూ.2.15 కోట్ల స్.ఎ.ఎస్.సి.ఐ నిధులతో నిర్మించనున్న కోలవెన్ను--నెప్పల్లి లింక్ రోడ్డు పనులకు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నరేళ్లుగా సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గంలో పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా గ్రామాల నుంచి తాడిగడప, ఉయ్యూరు మున్సిపాలిటీల వరకు రోడ్లు, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు. ఈ వారంలోనే సుమారు రూ.12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, కోలవెన్నులో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. విలేజ్ హెల్త్ క్లినిక్, కాంపౌండ్ వాల్ తదితర పనులకు రూ.1.32 కోట్లు వెచ్చిస్తున్నామని వెల్లడించారు. దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మద్దూరు రోడ్డు పూర్తికాగా, పునాదిపాడు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. తెన్నేరు, వేల్పూరు--ఉప్పులూరు, తోట్లవల్లూరు రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు.నియోజకవర్గంలో జరుగుతున్న 1,000కు పైగా అభివృద్ధి పనుల వివరాలను గ్రామాలు, వార్డుల వారీగా ప్రజల ముందుంచుతామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రాబోయే డిసెంబర్‌లోపు అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందజేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పెనమలూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ఈ వివరాలను నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పెనమలూరు ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం



ఆగష్టు 28(పెనమలూరు): ఆపదలో ఉన్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.7.60 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి పత్రాలను తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో అనారోగ్యం ఆర్థికంగా తీవ్ర భారం కలిగిస్తుందని, అలాంటి కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలిచి బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుమోలు ప్రభాకర్ రావు, సొంటి శివరాం ప్రసాద్, కోయ ఆనందప్రసాద్, పాస్టర్ పి. మెతూషేలా, రావేళ్ల వరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెలిగండ్ల రాము





గుడివాడ ఆగస్టు 28: అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా గుడివాడ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా గుడివాడ రాజేంద్రనగర్ లోని స్వగృహంలో బ్రహ్మకుమారిస్ సంస్థ సభ్యులు సోదరి శైలజ మరియు పలువురు కూటమి మహిళా నాయకులు ఎమ్మెల్యే రాముకు రాఖీలు కట్టారు. రూరల్ మండలం మోటూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు అక్కడి మహిళలు ఆత్మీయంగా రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు.

రాఖీ కట్టిన మహిళలతో ఎమ్మెల్యే రాము ఆప్యాయంగా మాట్లాడి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే చిన్నారులు, యువత ఎమ్మెల్యే రాము వద్ద ఆశీస్సులు తీసుకోగా పెద్దలు, వయసులో పెద్దవారైన మహిళలను ఎమ్మెల్యే రాము పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. దీంతో రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయత, అనురాగాల మధ్య సందడిగా సాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ మన కుటుంబాల్లో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మరింత పెంపొందించే పవిత్రమైన పర్వదినమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అనుబంధం జీవితాంతం కొనసాగాలని ఆకాంక్షించారు.రాఖీ కట్టడం కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, సోదరసోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవానికి ప్రతీక అని అన్నారు. కుటుంబ బంధాలు బలపడితే సమాజంలో కూడా ఆత్మీయత, మానవతా విలువలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.రక్షాబంధన్ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల జీవితాల్లో ఆరోగ్యం, సంతోషం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రేమానుబంధాలు, ఆత్మీయత, పరస్పర సహకారం మరింత పెంపొందించుకుని సహోదర భావంతో సమాజం ముందుకు సాగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ రాఖీ పౌర్ణమి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. మరోమారు గుడివాడ నియోజకవర్గ ప్రజలందరికీ, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లకు రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# కాపు సేవా సమితి ఆధ్వర్యంలో 30న ప్రతిభా పురస్కారాల ప్రదానం



ఆగష్టు 28,గుడివాడ, ఆంధ్ర సిటీ న్యూస్: గుడివాడ పట్టణ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, స్కాలర్‌షిప్‌లను అందించనున్నట్లు కాపు సేవా సమితి అధ్యక్షులు ముడిదాని సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు భాస్కర్ థియేటర్ సమీపంలోని చింతపల్లి కాంప్లెక్స్‌లో ఉన్న కాపు సేవా సమితి కార్యాలయంలో సమావేశం నిర్వహించి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. గుడివాడలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గాలకు చెందిన సుమారు 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఈ పురస్కారాలు అందజేయనున్నారు. నీలామహల్ రోడ్డులోని రాయల అప్పారావు కాపు, తెలగ, బలిజ కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, స్కాలర్‌షిప్‌లను అందజేయనున్నారు. అలాగే వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కాపు సేవా సమితి సభ్యులను కూడా ఎంపీ బాలశౌరి చేతుల మీదుగా సన్మానించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాపు సేవా సమితి సభ్యులు కోరారు. సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణ, పూర్వాధ్యక్షులు సుంకర గాంధీ, కొడుబోయిన శేఖర్‌బాబు, కార్యదర్శి ఆత్నూరి మల్లేశ్వరరావు, కోర్ కమిటీ సభ్యులు వెంపల అప్పారావు, గంట చంద్రశేఖరరావు, కారుమూరి రమణారావు, సిద్ధినేని వెంకటేశ్వరరావు, వీఆర్వో మహంకాళి వీరశేఖరరావు, కేదార్ మాస్టర్, నల్లారి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల మున్సిపాలిటీ, జెడ్పీటీసీ స్థానాలను ఎస్సీ రిజర్వుడు చేయాలి

### -ఎస్సీ కమిషన్‌ను కోరిన ఎమ్మార్పీఎస్ నాయకులు-మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్

ఆగస్టు 28 ; నేటి శుభోదయ మాచర్ల మున్సిపాలిటీతో పాటు మాచర్ల జెడ్పీటీసీ స్థానాన్ని ఎస్సీ రిజర్వుడు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల డానియల్, మాచర్ల రూబెన్, బొల్లెద్దుల మరియ బాబులు కలిసి తమ డిమాండ్లను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుమారు 42 సంవత్సరాల క్రితం మాచర్ల పురపాలక సంఘంగా ఏర్పడినప్పటికీ ఇప్పటివరకు మాచర్ల మున్సిపాలిటీని ఎస్సీ రిజర్వుడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపెన్ కేటగిరీలో ఎస్సీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాచర్ల మున్సిపాలిటీ, మాచర్ల జెడ్పీటీసీ , అప్పటి నాయకులు దానిని రద్దు చేయించినట్లు వారు ఆరోపించారు. మాచర్ల పట్టణం, మండలంలో ఎస్సీ జనాభా సుమారు 25 శాతం ఉన్నందున జనాభా ప్రాతిపదికన ఈసారి తప్పనిసరిగా మాచర్ల



మున్సిపాలిటీ, మాచర్ల జెడ్పీటీసీ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రత్యేక పూజలు





యాడికి ఆగస్టు 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. వేకువజామునే అమ్మవారికి సుప్రభాత సేవ, గంగా పూజ, చందన స్నానం, పంచామృతాభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, కుంకుమార్చన మరియు మహామంగళహారతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ముత్యాలతో విశేషంగా అలంకరించిన చీరను ధరింపజేశారు. అలాగే పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారికి లలితా సహస్రనామావళి, మణిద్వీప వర్ణన పూజలతో పాటు వైభవంగా రథోత్సవం, మహామంగళహారతి మరియు తీర్థప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బంగారు బాల, రవితేజ, పవన్ తదితరులు తెలిపారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# యాడికిలో శ్రావణ మూడో శుక్రవారం వేడుకలు

### శ్రీ పెద్దమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో విశేష పూజలు





యాడికి ఆగస్టు 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే ఆలయ ప్రాంగణమంతా మామిడి తోరణాలు, అరటి మట్టలు, పవిత్రమైన వేప కొమ్మలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ శుభదినాన అమ్మవారికి ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి వడి బియ్యం సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. రోజంతా భక్తిపాటల ఆలపనలు, భజన కార్యక్రమాలు మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో ఖడ్గమాల పారాయణ విశేషంగా సాగాయి. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి దివ్యమైన మహామంగళహారతి సమర్పించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ వేడుకలన్నీ ఘనంగా జరిగాయి. ఆలయానికి విచ్చేసిన దాదాపు వెయ్యి మందికి పైగా భక్తులకు కమిటీ సభ్యులు మహాప్రసాద వితరణ (అన్నదానం) చేపట్టి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చూసుకున్నారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో స్థానిక ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు....

## ఆగస్టు 30 న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే పల్లె ఉమా 8 వర్ధంతి





అనంతపురం బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల,బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతమూర్తి కీ శే పల్లె ఉమా 8 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా కి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ ,బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజవర్గ ప్రజలను కోరారు. ఇదే ఆహ్వానంగా భావించి పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు ప్రజలు ,పల్లె అభిమానులు నియోజవర్గ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని మాజీ మంత్రి డాక్టర్ ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. రాప్తాడు మండలం శే పల్లె ఉమా 8 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా కి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోనిప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా కి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ ,బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచిపల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

## బీసీల అభ్యున్నతికి చంద్రబాబు పెద్దపీట





అనంతపురం బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి కల్పించడం ద్వారా టీడీపీ ప్రభుత్వం ఆ వర్గానికి సముచిత గౌరవం, రాజకీయ ప్రాధాన్యత కల్పించిందని పేర్కొన్నారు. వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన దళవాయి రమాదేవి, వెంకటనారాయణ దంపతులు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని అనంతపురంలోని ఆలమూరు రోడ్డులోని పల్లె నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి దంపతులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. బీసీల సంక్షేమం, అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. వడ్డెర సామాజిక వర్గం సహా అన్ని బీసీ వర్గాల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

## వైభవంగా శ్రీ విజయాయంబికా సమేత భైరవలింగేశ్వర స్వామి గుడి లో పౌర్ణమి వేడుకలు





యాడికి ఆగస్టు 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని భైరవ కొండపైన వెలసిన ప్రసిద్ధ శ్రీ విజయాయంబికా సమేత భైరవలింగేశ్వర స్వామి దేవస్థానంలో పౌర్ణమి పూజలను పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భైరవలింగేశ్వర స్వామితో పాటు శ్రీ విజయాయంబికా పార్వతీదేవి అమ్మవారికి వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలు మరియు విశేష హారాలతో నయన మనోహరంగా ప్రత్యేక అలంకరణ చేశారు. పౌర్ణమితో పాటు రాఖీ పండుగ శుభదినం కావడం వల్ల ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. అర్చకులు స్వామి, భక్తులకు స్వామివారి దివ్య దర్శనం కల్పించారు. అనంతరం భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకోవడంతో పాటు ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రద్దీకి తగినట్లుగా ఆలయ వర్గాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి..

# ఆగస్టు 30 న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే పల్లె ఉమా 8 వర్ధంతి

**--- భారీ ఎత్తున వర్ధంతి వేడుకలు--- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు --- వర్ధంతి వేడుకలకు హాజరుకావాలని నియోజవర్గ ప్రజలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం**





అనంతపురం, పుట్టపర్తి 28, నేటి శుభోదయ ::: పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల,బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతమూర్తి కీ శే పల్లె ఉమా 8 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా కి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ ,బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని నియోజవర్గ ప్రజలను కోరారు. ఇదే ఆహ్వానంగా భావించి పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు ప్రజలు ,పల్లె అభిమానులు, నియోజవర్గ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు

# పర్యావరణ పరిరక్షణ, వృక్ష సంపద అభివృద్ధి విద్యార్థినులలో సృజనాత్మకత పెంపొందిస్తుంది

**-ప్రిన్సిపాల్ దుర్గావతి**

విజయవాడ, ఆగష్టు 28 నేటి శుభోదయ: పర్యావరణ పరిరక్షణ, వృక్ష సంపద అభివృద్ధి, విద్యార్థినుల్లో సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశంతో విత్తనాలతో పర్యావరణహిత రాఖీల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ పి. వి. దుర్గావతి పేర్కొన్నారు. శుక్రవారం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బోటనీ విభాగం, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు వివిధ రకాల విత్తనాలు, సహజసిద్ధమైన మరియు పునర్వినియోగ పదార్థాలను ఉపయోగించి అందమైన, ఆకర్షణీయమైన రాఖీలను తయారు చేశారని అన్నారు.. ఈ రాఖీల ద్వారా సోదర భావంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారని, “రాఖీ బంధం మాత్రమే కాదు -- విత్తన బంధం” అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. రాఖీ కట్టిన అనంతరం అందులో ఉపయోగించిన విత్తనాలను నేలలో నాటి మొక్కలుగా పెంచుకోవచ్చని విద్యార్థినులకు వివరించారు. విత్తనాలతో తయారు చేసిన రాఖీలను ఉపయోగించడం ద్వారా పర్యావరణహిత పద్ధతులను ప్రోత్సహించవచ్చని, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థినులను అభినందిస్తు



పర్యావరణ పరిరక్షణ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యత, అవగాహన పెరుగుతాయని తెలిపారు. మొక్కలు నాటడం, విత్తనాలను సంరక్షించడం, పెంపొందించడం ద్వారా పర్యావరణ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోటనీ విభాగాధిపతి టి . సలోమి, అధ్యాపకులు బి . శైలజ, వి . సునీత, టి . అనితా హేమశ్రీ, ఎకో క్లబ్ కమిటీ సభ్యులు మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులకు విత్తనాల ప్రాముఖ్యత, వాటి సంరక్షణ మరియు మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 41 మంది విద్యార్థినులు పాల్గొని విత్తనాలతో పర్యావరణహిత రాఖీలను తయారు చేశారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా, సృజనాత్మకంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రక్షాబంధన్ వేడుకతో పాటు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాన్ని అందించారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలి ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్ళదీస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి : కొల్లి వెంకటేశ్వరరావు



కోదాడ, ఆగష్టు 28, నేటి శుభోదయ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ప్రచార ఆర్భాటాలతో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కాలం వెళ్ళబుచ్చుతున్నదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిచి రెండున్నర సంవత్సరాలు పూర్తై నప్పటికీ రైతులు పడుతున్న అవస్థల గురించి, రైతాంగానికి జరుగుతున్న అన్యాయం గురించి పద్మావతి రెడ్డి ఏనాడూ నోరు తెరిచి మాట్లాడిన దాఖలాలు లేవని ఆరోపించారు. వారాని కొక్కసారి గవర్నమెంట్ హాస్పిటల్, మున్సిపల్, బస్టాండ్ నిర్మాణాల పర్యవేక్షణ అంటూ ఫోటోలకు ఫోజులివ్వటమే తప్ప హాస్పిటల్ కు వచ్చే రోగులు, మున్సిపల్ కమీషనర్ బాధ్యతారాహిత్యం, బస్టాండ్ లో ప్రయాణికులు పడుతున్న అవస్థలు గురించి సమీక్షలు జరిపి ఏనాడూ చర్యలు తీసుకున్న సందర్భాలు లేవని ఆరోపించారు. కోదాడలో ఇబ్బడి ముబ్బడిగా తానే ప్రైవేట్ హాస్పిటల్స్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి స్థానికంగా వంద పడకల గవర్నమెంట్ హాస్పిటల్ ఉండగా ఇన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ ఎలా ప్రారంభ మవుతున్నాయన్న అనుమానం నేటికీ ఎమ్మెల్యేకి రాకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేసారు. వాట్సాప్ గ్రూపుల్లో ప్రతిరోజు ఎమ్మెల్యే కార్యక్రమాలు అంటూ హోరెత్తే పోస్టులే తప్ప ఫలానా సమస్య తీరిందని ప్రజలు సంతోషపడే వార్తలు కనపడక మరో నాలుగు నెలలు గడిస్తే ముచ్చటగా మూడేండ్లు పూర్తవుతాయని వ్యంగంగా చెప్పారు. ఇకనైనా ఎమ్మెల్యే గ్రౌండ్ లెవెల్ లో వాస్తవాలను గ్రహించి సామాన్యులు నిత్యం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేసారు.

# శ్రీ బాల గణపతి స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాలకు శ్రీకారం....శాస్త్రోక్తంగా ఉత్సవ రాట ప్రతిష్ట పూజలు

**-వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు.**



గుడివాడ, ఆగష్టు 28 నేటి శుభోదయ: గుడివాడ పట్టణం శ్రీరాంపురంలో వేంచేసి ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర సమేత శ్రీ బాల గణపతి స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ రాట ప్రతిష్ట పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు స్వర్ణ శివరామకృష్ణ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. భక్తులు తిప్పా నాగరాజు, వరలక్ష్మి దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్ణీత ముహూర్త సమయంలో స్వామివారిని స్తుతిస్తూ ఆలయ కమిటీ పెద్దలు ఉత్సవ రాటను ప్రతిష్టించి పూజలు చేశారు. ఉత్సవ రాట ప్రతిష్టతో గణపతి నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు పొన్నా దుర్గా మల్లేశ్వరరావు మాట్లాడుతూ...గణపతి నవరాత్రి మహోత్సవాలను భక్తుల సహకారంతో ప్రతిఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించామని చెప్పారు.శ్రీ బాల గణపతి స్వామివారి ఆశీస్సులతో ఉత్సవాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఉత్సవ రాట ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ కార్యదర్శి తిప్పా కోటేశ్వరరావుతో పాటు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తిశ్రద్ధల మధ్య ఉత్సవ రాట ప్రతిష్ట జరగడంతో శ్రీ బాల గణపతి స్వామి వారి గణపతి నవరాత్రి మహోత్సవాల సందడి శ్రీరాంపురంలో ప్రారంభమైంది.

# ఎండుతున్న గొంతులకు జలామృతం..!





మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ ఆగస్టు 28 :నేటి శుభోదయ తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ఎగువ పల్నాడు ప్రాంతమైన మాచర్ల నియోజకవర్గానికి కూటమి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చే తాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు మాచర్ల పట్టణ ప్రజలకు దీర్ఘకాలికంగా సురక్షిత తాగునీరు అందించేందుకు భారీ ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని పేర్కొంటున్నారు. జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల ద్వారా కృష్ణా జలాలను గ్రామాలు, పట్టణ ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఎ కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ఉంది. మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ సమీపంలోని మేకలగొంది వద్ద సాగర్ జలాలను పంప్ హౌస్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. అక్కడి నుంచి శుద్ధి చేసిన నీటిని విస్తృత పైపులైన్ వ్యవస్థ ద్వారా ఐదు మండలాలకు తరలించనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ నీటి ట్యాంకుల నిర్మాణాలు కూడా కొనసాగుతున్నాయి. దాదాపు రూ.1,200 కోట్లతో నిర్మిస్తున్న ఈ వాటర్ గ్రిడ్‌లో మాచర్ల ?

# విద్యార్థులు సామాజిక బాధ్యత, హక్కులపై అవగాహనను పెంచుకోవాలి ఐఐటీ ఆచార్యులు ప్రమోద్ కె. నాయర్

తాడేపల్లిగూడెం, ఆగస్టు 28 (నేటి– శుభోదయ) విద్యార్థులు సామాజిక బాధ్యత, హక్కులపై అవగాహనను పెంచుకోవాలని ఐఐటీ హైదరాబాద్ ఆచార్యులు, డాక్టర్ ప్రమోద్ కె. నాయర్ సూచించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కె. హిమబిందు ఆధ్వర్యంలో సైన్స్, బాధ్యత మరియు హక్కులను పొందే హక్కు” అనే అంశంపై బీటెక్ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం రవీంద్ర కళాభారతిఆడిటోరియంలో సామాజిక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి ఐఐటీ హైదరాబాద్ ఆచార్యులు ప్రమోద్ కె. నాయర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం కేవలం విద్యా, పరిశోధనా రంగాలకే విద్యార్థులు విద్యార్థుల కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నామని వివరించారు. అనంతరం




కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి ఐఐటీ హైదరాబాదవిద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ టి.రేష్మా తదితరులు పాల్గొన్నారు

# గుడివాడ నియోజకవర్గంలో మూడో రోజు అభివృద్ధి పనుల జోరు....

**-లింగవరంలో రూ.71 లక్షలతో అప్రోచ్ రోడ్డుపనులు, త్రాగునీటి బోర్. -మోటూరులో రూ.40 లక్షలతో రైల్వే స్టేషన్ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము. -గ్రామాల్లో ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.11 కోట్ల సాస్కి నిధులు తీసుకొచ్చా. -అభివృద్ధిలో రాజకీయాలు వద్దు, కలిసి ముందుకు సాగుదాం..**
**-మోటూరు గ్రామ సభలో ఎమ్మెల్యే రాము కీలక వ్యాఖ్యలు....గత ప్రభుత్వంలో కోట్లాది మట్టి దోపిడీ, అరాచకాలు -గ్రామ చెరువు అభివృద్ధికి కొందరు అడ్డుపడుతున్నారు...ప్రజలు ఐక్యంగా అడ్డంకులు తిప్పికొట్టాలి**





గుడివాడ, ఆగస్టు 28 నేటి శుభోదయ: గుడివాడ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇందులో భాగంగా మూడో రోజు శుక్రవారం గుడివాడ రూరల్ మండలంలో కోటి రూపాయల పైగా సాస్కి నిధులతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. లింగవరం గ్రామంలో రూ.71 లక్షల సాస్కి నిధులతో అప్రోచ్ రోడ్డు, మోటూరు గ్రామంలో రూ.40 లక్షల నిధులతో రైల్వే స్టేషన్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము.... లింగవరం గ్రామంలో రూ.3లక్షల ఎస్డిఎస్ విధులతో ఏర్పాటు చేసిన త్రాగునీటి బోర్ ను ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు, నాయకులు, మహిళలు, యువత ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... నేను ఏ గ్రామానికి వెళ్లినా రోడ్ల సమస్య ప్రధానంగా నా దృష్టికి వస్తుంది. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. అందుకే అవకాశం ఉన్న ప్రతి పథకం నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లను అభివృద్ధి చేస్తున్నామున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.11 కోట్ల సాస్కి నిధులను తీసుకొచ్చామని.. ద్ధిని కోరుకుందాం... జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, బసవయ్య, కుటుంబరావు, సురగని సూరిబాబు, దొండపాటి మహేష్,జీూ గంగాధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మార్క్ రాజ్, చిరంజీవి రెడ్డి, గోపాల స్వామి, ధర్మ తారక రామారావు, కాటూరి ఏసుపాదం, కలపాల మాణిక్యాలరావు, కొత్తకోట నాగరాజు, శ్రీను,. మురళీ, ్ల బద్రి,పాండు, రోహిణి, నాయుడు, గంటా నాగరాజు, చలమల శెట్టి సాయి, గంటా చైతన్య, శనక్కాయలు జనార్దన్ రావు, పంచాయతీరాజ్ డి ఇ కిరణ్,ఏ ఇ సూరిబాబు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి

తాడేపల్లి గూడెం ఆగస్టు 28 (నేటి-శుభోదయ) వికలాంగుల హక్కుల పోరాట సమితి (వివిస్పి ఎస్) ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి (ఎఎూ) దినోత్సవం సందర్భంగా తాడేపల్లి గూడెం పట్టణంలో సుబ్బారావు పేట లో భవిత స్కూల్ నందు స్వీట్లు, బిస్కట్, డ్రింక్స్ పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జి దూలపల్లి శ్రీనువాన్ మాదిగ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లిగూడెం నియోజవర్గ ఇంచార్జి గాలింకి ప్రేమ్ కుమార్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు గా పుట్టి, ఎన్నో అవమానాలతో తల్లిదండ్రులకు భారమై, ఎంతో దుర్భరమైన స్థితి లో జీవిస్తున్న వికలాంగులను ఏ రాజకీయ పార్టీలు పట్టించు కోవట్లేదని అలాంటి సమయంలో వికలాంగుల పడుతున్న ఆర్థిక బాధలను, గుర్తించిన సామాజిక ఉద్యమాల పితామహుడు, వికలాంగులకు పెద్దకొడుకై నేను ఉన్నానంటూ వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి, లక్షలాది మంది వికలాంగులతో ఎన్నో బహిరంగ సభలు పెట్టి, పెన్షన్ పెంపుదల కోసం ఎన్నో ఉద్యమాలు, నిరాహార దీక్షలు చేసి అన్ని రాజకీయ పార్టీలను ఒకే వేదిక పైకి తెచ్చి, ప్రభుత్వాల మెడలు వంచి 200/- రూపాయలు పెన్షన్ నుంచి, ఏ రాష్ట్రాలలో లేని పెన్షన్ మన రాష్ట్రంలో పెంపుదల, మన రాష్ట్రంలో ఇప్పుడు వికలాంగులకు 6000/- పెన్షన్ సాధించి వికలాంగుల జీవితంలో వెలుగు నింపిన దేవుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఆయన అన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఆవుపాటి సత్య ప్రభాను మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి




పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ స్థాపించి ఇప్పటికీ 20 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా హక్కులు, ఆత్మగౌరవం,రాజ్యాధికారం దిశగా ప్రయాణించి ఎన్నో విజయాలను సాధించి వికలాంగుల జీవితాలలో వెలుగు నింపిన మహానుభావుడు మందకృష్ణ మాదిగని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ, కండేల్లి సీతారామరాజు, ఓలేటి ఆనంద్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ పౌర్ణమి సందర్బంగా ఘనంగా ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- శ్రావణ పౌర్ణమిని సందర్భంగా శుక్రవారం ఉదయం ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ ఈఓ వికె శీనానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దేవస్థానం స్థానాచార్య వి.శివ ప్రసాద్ శర్మ తదితరులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ధర్మ ప్రచారం నిమిత్తం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంప్రదాయ తప్పెట్లు, కోలాట నృత్యప్రదర్శనలు, మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా సాగింది. ఘాట్ రోడ్ శ్రీ అమ్మవారి గుడి, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలప్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరిప్రదక్షిణ కొనసాగింది. శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన వాహనం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లోస్థానిక మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు,కొబ్బరికాయలు సమర్పించి, జయ జయద్వానాలు చేశారు. గిరి ప్రదక్షిణ మార్గమంతా భక్తులకు శ్రీ అమ్మవారి కుంకుమ, ప్రసాదంను భక్తులకు దేవస్థానం వారు అందజేసారు. వేలాది మంది భక్తులు విశేషంగా పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, శ్రీమతి మన్నే కళావతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న మారిషష్ దేశ పబ్లిక్ సర్వీస్,అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ మంత్రి

విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారిని శుక్రవారం ఉదయం మారిషష్ దేశ పబ్లిక్ సర్వీస్, అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ మంత్రి లుచ్మనా రాజ్ పెంతియా దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో వేద పండితులు, అర్చకులు, ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. దర్శనానంతరం మంత్రికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.



# చికెన్‌ను దుమ్ము, ఈగలు, కీటకాలు, ఇతర కాలుష్య కారకాల నుంచి రక్షించాలి



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- చికెన్‌ను దుమ్ము, ఈగలు, కీటకాలు, ఇతర కాలుష్య కారకాల నుంచి రక్షించాలని ప్రజారోగ్యం అధికారులు అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం సిబ్బంది నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, చికెన్ షాపులు, జ్యూస్ షాపులు, ఆర్.ఓ. ప్లాంట్లు, ఇతర ఆహార వాణిజ్య సముదాయాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా రాజరాజేశ్వరిపేట, రామలింగేశ్వరపేట, పటమట, వన్‌టౌన్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ఆయా వ్యాపార సంస్థల్లో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలను పరిశీలించారు. నిబంధనలను పాటించని వ్యాపారులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, తప్పనిసరిగా పాటించాల్సిన పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలపై సూచనలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిన సంస్థలపై వర్తించే చట్టాలు, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, కొన్ని సంస్థలకు జరిమానాలు కూడా విధించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిన సంస్థలపై వర్తించే చట్టాలు, నిబంధనల ప్రకారం తగిన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చికెన్, మాంసం విక్రయదారులు దుకాణాల పరిశుభ్రత, మాంసం నిల్వ, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీల్లో శానిటరీ సూపర్‌వైజర్లు సోమరాజు, సలీం అహ్మద్, రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వల్ల కలిగే వ్యాధులను నిర్మూలిద్దాం



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కండ్రిక పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నామని చెప్పారు. సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి దోమల లార్వా పెరగకుండా నివారణ చర్యలు

# మొబైల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానా



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ నగరంలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం సర్కిల్-3 కార్యాలయం, పటమట లో మొబైల్ కోర్టు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, రహదారులపై చెత్తాచెదారం వేయడం, రోడ్లపై పశువులు, పెంపుడు కుక్కలను విచ్చలవిడిగా వదిలేయడం, కాలువల్లో వ్యర్థాలు వేయడం ద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించడం, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 21 కేసులు నమోదు చేసి నిందితులను మొబైల్ కోర్టులో జడ్జి టి.ఎ.ఎస్.ఎస్.ఆర్.ఎ. రిషిక్ ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన జడ్జి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించగా, మొత్తం రూ. 4,450 జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రజారోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రహదారులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, నిబంధనలను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా మొబైల్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ గోపాల నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, శ్రీనివాస్ మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు కార్యక్రమంలో పాల్గొనినారు.

# తోటి వారికి సహాయం చేయాలనే భావనను అందరూ ఏర్పరుచుకోవాలి ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- తోటి వారికి సహాయం చేయాలనే భావనను ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పులోని 11వ డివిజన్ లో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. స్థానికంగా ఉన్న వారితో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించాల్సిందిగా కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్‌లో నిరుపేద కుటుంబాలకు చెందిన గుండు శాంతమ్మ, నాగలక్ష్మికి రెండు తోపుడు బండ్లను, అప్పలస్వామి నాయుడుకి రిక్షా బండిని కోనేరు అచ్చిమాంబ ట్రస్ట్ వారు వితరణ చేయగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు.

ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీ--4 పథకాన్ని ప్రవేశపెట్టి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా డివిజన్‌లోని ముగ్గురు పేద వారికి రెండు తోపుడు బండ్లు, ఒక రిక్షా బండిని కోనేరు రాజేష్ అందచేయడం అభినందనీయమన్నారు. పేదలకు ఒక ఊతం ఇవ్వగలిగితే వారు మరింత కష్టపడి కుటుంబాలను సంతోషంగా నడపగలరని చెప్పారు. పేదలకు భరోసా కల్పించి సహాయం చేయడం ద్వారా వారు సొంతంగా ఎవ్వరిపైనా ఆధారపడకుండా జీవనం సాగించగలరని అన్నారు. మనలో సంకల్పం ఉంటే ప్రతి మనిషి మరొకరికి సహాయం చేయగలరని చెప్పారు. మానవ సేవే మాధవ సేవ అని, తోటి వారికి సహాయం చేయమని అన్ని మత గ్రంథాలు తెలియజేస్తున్నాయని అన్నారు. తోటి వారికి సహాయం చేయాలనే భావనను మరింతగా ముందుకు తీసుకువెళ్ళాలని ఎమ్మెల్యే అన్నారు. కోనేరు రాజేష్ మాట్లాడుతూ కోనేరు అచ్చిమాంబ ట్రస్ట్ ద్వారా పది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, నాదెళ్ల రాజేష్, పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సురేష్, పాలడుగు ప్రసాద్, పడాల గంగాధర్, బంగారు మురళీ, సాంబశివరావు, రొయ్యూరు శ్రీనివాసరావు, నాగమణి, వల్లభనేని సుగుణ, మాలతి, లంకా రేవంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని వారి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించారు. శుక్రవారం ఉదయం తూర్పు లోని 12వ డివిజన్‌లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాల్సిందిగా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్, ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తూ ప్రజల నుంచి సమస్యలనుతెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇవే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమంలో కూడా ప్రజల దగ్గరకు వెళ్ళి సంక్షేమ పథకాల గురించి తెలియజేయడంతో పాటుగా వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకొని పరిష్కరిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని ఏదో ఒక డివిజన్‌లో తాను నిత్యం పర్యటిస్తూ అక్కడి ప్రజలను సమస్యలను అడిగి తెలుకొని పరిష్కారం చూపుతున్నానని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్, ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తూ ప్రజల నుంచి సమస్యలనుతెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్,నియోజకవర్గంలోని ఏదో ఒక డివిజన్‌లో తాను నిత్యం పర్యటిస్తూ అక్కడి ప్రజలను సమస్యలను అడిగి తెలుకొని పరిష్కారం చూపుతున్నానని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,పడాల గంగాధర్, మొకర ఆదిబాబు, గల్లా శ్రీను, పటాన్ హయత్ ఖాన్, కట్టెంపూడి శేషుబాబు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల ఆత్మీయతకు ఎప్పటికీ విలువనిస్తా.. అన్నగా అండగా నిలుస్తా -- ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సెంట్రల్ లో ఉన్న అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలోహాహాచీణూ కూటమి కుటుంబానికి చెందిన మహిళలు, ఆడపడుచులు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ను కలిసి రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే బొండా ఉమా కు రాఖీలు కట్టి, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. మహిళలు చూపించిన ప్రేమాభిమానాలకు బొండా ఉమా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఆడపడుచును సోదరిగా భావిస్తూ, రాఖీ కట్టిన ప్రతి మహిళకు ప్రేమపూర్వకంగా చీరలను బహుమతిగా అందజేశారు. అనంతరం వారిని ఆత్మీయంగా పలకరించి, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రతి ఆడపడుచుతో కుటుంబ సభ్యుడిగా అనుబంధం కొనసాగిస్తానని తెలిపారు. చీణూ కూటమి కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, పార్టీ కార్యక్రమాల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఆడపడుచు కుటుంబంలో సంతోషంగా, గౌరవంగా జీవించాలన్నదే తన ఆకాంక్ష అని బొండా ఉమా తెలిపారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆడపడుచుల ప్రేమాభిమానాలు తనకు ఎప్పటికీ ప్రత్యేకమైనవని, వారి కుటుంబాలకు అన్నగా, ఆత్మీయుడిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొమ్మ దేవర రత్నకుమారి, చీణూ కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమాత మరకత వాసవి దేవస్థానం 5వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమా

62వ డివిజన్ సుందరయ్య నగర్ విశ్వమాత మరకత వాసవి దేవస్థానం 5వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, శివ స్వామి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా . అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బొండా ఉ పాల్గొని స్వామివారి, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం నిర్వాహకులు ఘనంగా ప్రసాదం పంపిణీ చేసి భక్తులకు



అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు గార్లపాడు సుదర్శన్, పైడిమర్రి రామారావు, అధ్యక్షులు శిఖకొల్లి జటాధర్, సెక్రటరీ ముప్పిడి భాస్కర్, కోశాధికారి వేముల సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు చెక్క చెన సుబ్బారావు, కోళ్ల హనుమంతరావు, చీమకుర్తి శ్రీనివాసు, నంబూరు శీను, వనమా అరవింద్, పందిరి బాలసుబ్రహ్మణ్యం, దేశ మురళి, ముప్పిడి రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు.. భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- హాహా61వ డివిజన్ శాంతినగర్‌లో శుక్రవారం నిర్వహించిన ధరణి దుర్గా దేవి అమ్మవారి పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమా భక్తులకు అన్నం వడ్డించి భక్తులతో ఆప్యాయంగా మమేకమయ్యారు, ఆలయ అభివృద్ధికి సహకరించడంతో పాటు భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అన్నసంతర్పణ లో స్వయంగా వడ్డించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు, టీడీపీ శ్రేణులు, భక్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో ఘనంగా రాఖీ పండగ

## అధికారులకు రాఖీలు కట్టిన చైర్ పర్సన్ బల్లా పల్లవి





అనంతపురం బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ రక్షాబంధన్ సందర్భంగా మార్కెట్‌యార్డ్ అధికారులు, సిబ్బందికి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా చెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మహిళల ఆర్థికంగా సామాజికంగా మరింతపల్లవి రాఖీలు కట్టి, ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బల్లా పల్లవి మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయ ప్రేమానురాగాలస చేస్తోందని మహిళలు ఆర్థికంగా సామాజికంగా మరింత బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళల కోసం కూటమి ప్రభుత్వం చెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయ ప్రేమానురాగాలకు కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మహిళలు ఆర్థికంగా సామాజికంగా మరింతఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు అన్నారు.

# నేపాల్ వరదల్లో చిక్కుకున్న కృష్ణా జిల్లా వాసి ఆచూకీ కోసం చర్యలు

మచిలీపట్నం, ఆగస్టు 28 నేటి శుభోదయ : నేపాల్‌లో సంభవించిన వరదల కారణంగా మానస సరోవర్--కైలాస యాత్రకు వెళ్లిన కృష్ణా జిల్లాకు చెందిన చొప్పవరపు రమేష్ అక్కడ చిక్కుకున్నట్లు సమాచారం అందిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌ఓ చాంబర్ నుంచి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ వివరాలు వెల్లడించారు. చొప్పవరపు రమేష్ కుటుంబ సభ్యులను జిల్లా యంత్రాంగం సంప్రదించి, వారి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. రమేష్ ఆచూకీని త్వరితగతిన గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే నేపాల్ అధికారులతోనూ సమన్వయం చేసుకుంటూ రమేష్ ఆచూకీ కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.




వీలైనంత త్వరగా ఆయన ఆచూకీని గుర్తించి, కుటుంబ సభ్యులక కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు

# అర్బన్ టీడీపీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందడి

అనంత పురం ఆగస్టు 28 నేటి శుభోదయ అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందడి కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి పెద్ద ఎత్తున మహిళలు రాఖీలు కట్టి ఆయనపై ఉన్న సోదర భావాన్ని చాటుకున్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, తెలుగు మహిళలు, బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. మహిళల భద్రత, గౌరవం, ఆత్మగౌరవం, సంక్షేమానికి




కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా విద్య, యువత, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న మంత్రి శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలు, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రతి మహిళ ఆత్మ గౌరవంతో, స్వేచ్ఛగా, భద్రతతో జీవించేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల ఆశీస్సులు, అభిమానాన్ని ఎల్లప్పుడూ గౌరవిస్తూ, అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని మహిళల సంక్షేమం, భద్రత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. రక్షాబంధన్ పర్వదిన సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపి అంబికా లక్ష్మీనారాయణ కి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళలు



అనంత పురం బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ అనంతపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన సీఎం వీసీ కార్యక్రమానికి హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ని ఓం శాంతి ట్రస్ట్ బ్రహ్మకుమారీలు, మహిళలు , దివ్యాంగులు ఆత్మీయంగా కలిశారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు ఎంపీ కి రాఖీలు కట్టి, మిఠాయి తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ముల్య ప్రేమానురాగాలు, ఆత్మీయతను మరింత బలపరిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు, అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి తాల్లో ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డకు రాఖీలు కట్టిన నియోజకవర్గ మహిళలు

## --విజయవాడ ఎమ్మెల్యే కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు -మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విజయవాడ, ఆగస్టు 28 : విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు గన్నవరం నియోజకవర్గానికి చెందిన మహిళా సోదరమణిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు నుదుటన తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర--సోదరీమణుల ఆప్యాయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ అని అన్నారు. ఇలాంటి పండుగలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రక్షాబంధన్ వేడుకల్లో అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధం

## -అన్న పల్లె వియాన్‌కు రాఖీ కట్టిన చెల్లెలు వన్షూ- అనంతపురంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో రాఖీ సంబరాలు





అనంతపురం బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ రక్షాబంధన్ పండుగ సందర్భంగా అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతపురంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుమారుడు పల్లె వియాన్‌కు ఆయన చెల్లెలు వన్షూ రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగం, పరస్పర రక్షణకు రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. చెల్లెలు వన్షూ ప్రేమగా అన్న వియాన్‌కు రాఖీ కట్టిన దృశ్యం కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది. రక్షాబంధన్ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో సంతోషం, ప్రేమ, ఆప్యాయతలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు

# మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సౌభాగ్య లక్ష్మీదేవి వ్రతం..!!





కోరుకొండ, ఆగస్టు 28, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); నియోజకవర్గ ప్రధాన కేంద్రం కోరుకొండలో రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా స్వగృహం వద సౌభాగ్య లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అలంకరించి, గాజులు, చీరలు, రాఖీలను వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాన్ని నిర్వహించార్డు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలు విజయలక్ష్మి, నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత... ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) నిర్వహణ

అనంతపురం బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 30వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు



నగరంలోని శిల్పారామం, బళ్లారి ం . కలెక్టరేట్‌లోని డీఆర్‌ఓ చాంబర్ నుంచి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ వివరాలు వెల్లడించారు. చొప్పవరపు రమేష్ కుటుంబ సభ్యులను జిల్లా యంత్రాంగం సంప్రదించి, వారి పరిస్థితిపె వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. చేసుకుంటూ రమేష్

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఒడిస్సా

విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయం):- శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనానికి శుక్రవారం సాయంత్రం పంచ హారతుల సేవకు ఒడిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరీష్ టాండన్ విచ్చేసారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ వారికి స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం



అందజేసి. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ వారికి స్వాగతం పలికి, అమ్మవారి దర్శనంశ్రీ అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ: మాజీ మంత్రి వెలంపల్లికి రాఖీ కట్టిన మాజీ కార్పొరేటర్ బండి పుణ్యశీల

విజయవాడ, ఆగస్టు 28 (నేటి శుభోదయ):- పవిత్ర రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ , వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి బండి పుణ్యశీల పార్టీ కార్యాలయానికి విచ్చేసి, మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి బండి పుణ్యశీల పార్టీ కార్యాలయానికి విచ్చేసి, మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి హృదయపూర్వక



శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా శ్రీ బలుసులమ్మవారికి కోటి పుష్పార్చన"



తాడేపల్లిగూడెం 29 (నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ వారికి కోటి పుష్పార్చన వైభవంగా జరిగింది. స్థానిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కోటి పుష్పాలతో అమ్మవారికి పుష్పార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లిగూడెం ప్రజలకు బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులపై ఎంతో విశ్వాసం ఉందని, అమ్మవారి దయ లేకుండా మనం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా, రైతులు సంతోషంగా ఉండేలా సమృద్ధిగా వర్షాలు కురవాలని, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేసేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించిన దాత కిర్లంపల్లి ఆదినారాయణను ఎమ్మెల్యే అభినందించారు. అమ్మవారికి అర్చన కోసం కోటి పుష్పాలను సమర్పించిన దుర్గా క్లాత్ షో రూం యజమాని కోరా వెంకటనారాయణమూర్తి కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో కోటి పుష్పాలతో భక్తులు అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకుని అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు శ్రీరంగం అంజి బాబు, నీలం సురేష్,కమిటీ సభ్యులు, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, కాళ్ల గోపికృష్ణ మరియు అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే వారిని.. నిత్యం ప్రజల్లో తిరిగే వారిని గుర్తించి స్థానిక ఎన్నికల్లో నిలిపితే విజయం మనదే.!!

**- 'రుడా' చైర్మన్ బొడ్డు, ఎమ్మెల్యే 'బత్తుల'.. సమైక్యంగా స్థానిక ఎన్నికల్లో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలి..!**

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి, కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీనివాస్..**



కోరుకొండ ఆగస్టు 28, నేటి శుభోదయం ప్రతినిధి (ఏ.కె); పార్టీ కోసం కష్టపడే వారిని.. నిత్యం ప్రజల్లో తిరిగే వారిని గుర్తించి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలిపితే విజయం మనదేనని, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమైక్యంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళితే వైసిపి అడ్రస్ గల్లంతేనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి, కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీనివాస్ ధీమా వ్యక్తంచేశారు. కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి సారథ్యంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రజల్లో నిత్యం తిరుగుతూ ప్రజాభిమానం గల అభ్యర్థులను పోటీలలో నిలపాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా మూడు మండలాలలోనూ జడ్పిటిసి, ఎంపీపీ ఏదో ఒక స్థానంలో టిడిపి జెండా విజయబావుటం ఎగరవేయాలని తెలగంశెట్టి శ్రీనివాస్ సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. కూటమి పార్టీలో సమైక్యంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వేంకట రమణ చౌదరి, బీజేపీ కలిసి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళితే విజయం మనదేనని శ్రీనివాస టిడిపి శ్రేణుల హర్షధ్వానాల మధ్యచైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమైక్యంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళితే వైసిపి అడ్రస్ గల్లంతేనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి, కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీనివాస్ ధీమా వ్యక్తంచేశారు. కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి సారథ్యంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రజల్లో నిత్యం తిరుగుతూ ప్రజాభిమానం గల అభ్యర్థులను పోటీలలో నిలపాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా మూడు మండలాలలోనూ జడ్పిటిసి, ఎంపీపీ ఏదో ఒక స్థానంలో టిడిపి జెండా విజయబావుటం ఎగరవేయాలని తెలగంశెట్టి శ్రీనివాస్ సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. కూటమి పార్టీలో సమైక్యంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వేంకట రమణ చౌదరి, బీజేపీ కలిసి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళితే విజయం మనదేనని శ్రీనివాస టిడిపి శ్రేణుల హర్షధ్వానాల మధ్య ధీమా వ్యక్తం చేశారు.

# అడుగంటుతున్న భూగర్భజలాలు.. సీమ అంతా లోటు వర్షపాతమే



అనంతపురం, బ్యూరో ఆగస్టు 28 నేటి శుభోదయ రాయలసీమలో సాగు సంక్షోభం నెలకొందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించకుండా చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతులతో కలిసి శ్రీశైలం ప్రాజెక్ట్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెబితే ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేశారన్నారు. శ్రీశైలంలో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేసిన నీళ్లు నాగార్జున సాగర్‌కే వస్తున్నాయి.. కృష్ణా డెల్టాకు ఇస్తున్నామని చెప్పడం సరికాదన్నారు. తాము నాగార్జున సాగర్‌కు, కృష్ణా డెల్టాకు వ్యతిరేకం కాదని, అదే సమయంలో రాయలసీమకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీళు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే 30 టీఎంసీలను పట్టిసీమ నుంచి అందించారని తెలిపారు. శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం నీళ్లు తరలించుకుంటూ పోతే 10 రోజుల్లో నీటి మట్టం 854 అడుగులకు చేరుకుంటుందని చెప్పారు.

# 'ఘనంగా నిర్వహించిన కొట్టు వెంకటేశ్వరావు 9 వ వర్ధంతి"




తాడేపల్లిగూడెం ఆగస్టు 28 (నేటి-శుభోదయ ప్రముఖ వ్యాపారి స్వర్గీయ కొట్టు వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి వైఎస్ఆర్సిపి నాయకులు, తణుకు నియోజకవర్గ అబ్జర్వర్ కొట్టు నాగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జయలక్ష్మి థియేటర్ వద్ద మరియు వెంకటేష్ రెసిడెన్సి వద్ద సుమారు 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగు మాట్లాడుతూ తాతయ్య వర్ధంతి నిర్వహించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని పేదలకు అన్నదానం చేయడం మహా భాగ్యంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు బొద్దాని శ్రీనివాస్, గంధ్రోతు సురేష్, కట్టా నాగరాజు నాగు యూత్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై మాచర్ల పురపాలక సంఘం హెచ్చరిక



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 28; నేటి శుభోదయ మాచర్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా ఆక్రమించడం, నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలకు పాల్పడవద్దని మాచర్ల పురపాలక సంఘం హెచ్చరించింది. పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలాలకు సంబంధించి చట్టబద్ధమైన స్థల హక్కు పత్రాలు, రిజిస్టర్ డాక్యుమెంట్లు లేదా ప్రభుత్వం మంజూరు పురపాలక సంఘం అనుమతి లేకుండా స్థలాలను ఆక్రమించడం, కంచెలు ఏర్పాటు చేయడం, ఇతర నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. పురపాలక సంఘం కోరింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

# ప్రభుత్వ స్కూల్‌లో తొలిసారి రోబోటిక్స్.. మాచర్ల బాలికల ఘనత!






మాచర్ల ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 28; నేటి శుభోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక ప్రభుత్వ పాఠశాలలో రోబోటిక్స్ వర్క్‌షాప్‌తో పాటు పోటీలను నిర్వహించి మాచర్ల జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల సరికొత్త ఘనత సాధించింది. మాచర్ల పట్టణంలోని జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థినులకు అత్యాధునిక రోబోటిక్స్ సాంకేతికతపై ప్రత్యేక శిక్షణ అందించారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖ సామాజిక సేవా సంస్థ ట్యాంక్ గాడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థినులకు ఉచితంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రోబోటిక్స్ అంటే ఏమిటి, వైద్యం, పరిశ్రమల రంగాల్లో భవిష్యత్తులో రోబోటిక్స్ ఉపయోగాలు ఎలా ఉండబోతున్నాయి అనే అంశాలను విద్యార్థినులకు సులభంగా వివరించారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో రోబోటిక్స్ పాత్ర ఎంత కీలకమో అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో మెరుగైన కెరీర్‌ను నిర్మించుకోవచ్చని నిర్వాహకులు విద్యార్థినులకు వివరించారు. అనంతరం నిర్వహించిన రోబోటిక్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉచితంగా అందించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్యాంక్ గాడ్ ఆర్గనైజేషన్ సభ్యులు షేక్ యాసిన్, షేక్ జానీ బాషా, నౌషాద్ అలీ, సుధీర్ కుమార్, ఖాజా జాఫర్ తదితరులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు స్థానికులు అభినందించారు.

## విశాఖలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం ఆలోచన





విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 28 విశాఖ ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల కల్పనపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు వృత్తి నైపుణ్యంతో పాటు నిజాయితీ, వ్యక్తిగత క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. న్యాయబద్ధమైన వృత్తి నైపుణ్యం జర్నలిస్టును ఉన్నత స్థితికి తీసుకువెళుతుందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజానికి మేలు చేయాలని అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులవలస రామచంద్రరావు వ^ంతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ప్రాధాన్యం పెరిగిందని, అన్ని వేదికల్లో జర్నలిస్టులు ప్రజాహిత దృక్పథంతో పనిచేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి కె. చంద్రమోహన్, కోశాధికారి పరుశురాం, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారి రంతరం కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మధు గోపాల్, ఆదిత్య పవన్, పూజారి సత్యనారాయణ, గుప్త, సత్యనారాయణ, కమాలుద్దీన్ మౌలానా, మెట్ట కృష్ణారావు, బాలు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్, ఉపాధ్యక్షుడు ఉదయ్, జాయింట్ సెక్రెటరీ చందు, ఏపీయూడబ్ల్యూజే జాయింట్ సెక్రెటరీ కె. మురళి తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ మాతృదేవత శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి వారికి శ్రావణమాసం సారే ను సమర్పించిన టిడిపి సీనియర్ నాయకులు కామిశెట్టి దొరబాబు..





కోరుకొండ ఆగస్టు 28, నేటి శుభోదయం ప్రతినిధి(ఏ.కె) మండల కేంద్రమైన కోరుకొండ క్షేత్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు (లెజెండ్) కామిశెట్టి దొరబాబు శుక్రవారం శ్రావణ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రావణ మాస సారెను సమర్పించారు. కామిశెట్టి దొరబాబు దంపతులు కోరుకొండ అంకాలమ్మ చెరువు గట్టుపై వెలసిన శ్రీ అంకాలమ్మ తల్లి వారి ఆలయానికి వెళ్లి 25 కేజీల పసుపు 25 కేజీల కుంకుమ సమర్పించారు. వాటితో పాటు 11 రకాల స్వీట్లు, ఇతర సారి సామాగ్రిని అమ్మవారికి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మీడియాతో మాట్లాడుతూ.. లోక కళ్యాణం శాంతి సౌభాగ్యాల కోసం అమ్మవారి ప్రార్థించడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులు, ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో కరువు కష్టాలనుంచి సురక్షితంగా బయటపడాలని, కామిశెట్టి దొరబాబు దంపతులు కోరుకొండ అంకాలమ్మ చెరువు గట్టుపై వెలసిన శ్రీ అంకాలమ్మ తల్లి వారి ఆలయానికి వెళ్లి 25 కేజీల పసుపు 25 కేజీల కుంకుమ సమర్పించారు. వాటితో పాటు 11 రకాల స్వీట్లు, ఇతర సారి సామాగ్రిని అమ్మవారికి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మీడియాతో మాట్లాడుతూ.. లోక కళ్యాణం శాంతి సౌభాగ్యాల కోసంమన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం, ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళా సంఘాలు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో ఇర్రిపాకలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు..!!

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు దంపతులు..!! - 200 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు పంపిణీ చేసిన 'కంబాల' దంపతులు..!!**





కోరుకొండ, ఆగస్టు 28, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); శ్రావణ శుక్రవారం, పౌర్ణమి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని శివ కేశవుల క్షేత్రంలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో ఇర్రిపాక మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్‌ఏ-1 కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి గంగారత్నం దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలిత కంబాల శ్రీనివాసరావు దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. శివ కేశవులను దర్శించుకుని అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతుల నెహ్రూ, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా విరాజిల్లుతున్న ఇర్రిపాక శివ కేశవుల ఆలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వాన మేరకు ఇర్రిపాక గ్రామంలో నిర్వహిస్తున్న సామూహిక వరలక్ష్మి వ్రతాలకు కుటుంబ సమేతంగా హాజరు కావడం జరిగిందన్నారు. శ్రావణ శుక్రవారం రోజు వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలకు తన వంతుగా బంగారు రూపులు, పట్టుచీరలు ఉచితంగా అందించాలని సంకల్పించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో శ్రావణమాసంలో మహిళలకు పట్టు చీరలు బంగారు రూపులు, ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, చాలా గొప్పవని, వాటిని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. మన దేశం విశ్వగురువు అన్నారు. జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో నూతన, శిథిలావస్థ, ఆలయాల అభివృద్ధికి, విద్యా, వైద్య, ఆర్థిక పరంగా కోట్ల రూపాయలు, సొంత నిధులు ఖర్చు చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు సేవలు మరువలేనివని, హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇర్రి పాక శివ కేశవుల పుణ్యక్షేత్రం నిరంతరం ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించాలని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్షేత్రంలో సెప్టెంబర్ 4వ తేదీన అష్టలక్ష్మి గుడికి నా చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని, 5వ తేదీ రామాలయం శంకుస్థాపనకు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరంమన సంస్కృతి, సాంప్రదాయాలు, చాలా గొప్పవని, వాటిని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. మన దేశం విశ్వగురువు అన్నారు. జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో నూతన, శిథిలావస్థ, ఆలయాల అభివృద్ధికి, విద్యా, వైద్య, ఆర్థిక పరంగా కోట్ల రూపాయలు, సొంత నిధులు ఖర్చు చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు సేవలు మరువలేనివని, హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇర్రి పాక శివ కేశవుల పుణ్యక్షేత్రం నిరంతరం ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించాలని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్షేత్రంలో సెప్టెంబర్ 4వ తేదీన అష్టలక్ష్మి గుడికి నా చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని, 5వ తేదీ సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించిన, 200 మంది మహిళలకు వరలక్ష్మి బంగారు రూపు, పట్టుచీర, పసుపు కుంకుమలను, జ్యోతుల నెహ్రూ మణి, కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి గంగారత్నం దంపతులు పంపిణీ చేసారు..

## నేపాల్ వరదల్లో చిక్కుకుపోయిన భారత యాత్రికులు తిరిగి క్షేమంగా రావాలి...



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 28 నేపాల్‌లో భోటే కోశి నది ఆకస్మిక వరదలతో రసువ జిల్లాలో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించడం తనను తీవ్రంగా కలచివేసిందని బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి. నరసింగరావు అన్నారు. ఈ సందర్భంగా కేఎన్‌ఆర్ మాట్లాడుతూ వరదల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నానని అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ త్వరగా లభించాలని, సహాయక చర్యలు మరింత వేగవంతం కావాలని కోరారు. సహాయం చేయడానికి నేపాల్ కాట్మండ్ లో భారత రాయబారి ( ఇండియన్ అంబేస్సీ ) సిద్ధంగా ఉందని అన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు నిమిత్తం మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోను నంబర్లు ౦977 9851316807,౦977 9709107500,మరియు ౦977 9810326117 ఫోన్ నంబర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నంబర్లకు వాట్సప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చునని తెలిపారు

# మేనేజ్మెంట్ వారు కాంట్రాక్టర్స్ పై చర్యలు ఏవి..??

- జీవో ప్రకారం కనీస వేతనం ప్రతి కార్మికుడికి అందుతుందా లేదా అలాగే లేబర్ కమిషనర్ కూడా దీనిపై ప్రత్యేక తనిఖీలు చేయవలెను.. - ట్రెండర్స్ ప్రకారం సదుపాయాలు ఉన్నాయా లేవా కనీస వేతనం అందుతున్నాయ లేదా స్కిల్లుడు ఆన్ స్కిల్డ్ కార్మికులకి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కనీసం వేతనం అందుతుందా లేదా మేనేజ్మెంట్ వారు చెక్ చేయాలి.. - ప్రతి కార్మికుడికి సేఫ్టీ ఉందా లేదా అని త్రాగడానికి నీరు అలాగే విశ్రాంతి రూములు బాత్రూంలు ఉన్నాయా లేవా అని దీనిపై కాంట్రాక్టర్స్ పై తగిన చర్యలు తీసుకోవాలి..?? - హెచ్, పీ,సీ,ఎల్, లో కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐపై సమగ్ర తనిఖీ అవసరం






విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 28 మల్కాపురం : కష్టపడుతున్నది కార్మికుడు... వేతనం చెల్లించేది కాంట్రాక్టర్... పర్యవేక్షిం చాల్సింది యాజమాన్యం! అయితే ఈ మూడు దశల్లోనూ పార దర్శకత లేకపోతే కార్మికుడి హక్కులు ఎక్కడ రక్షించబడ తాయన్న ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారుతోంది. మల్కాపురం హెచ్పీసీఎల్ పరిధిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, హాజరు, పీఎఫ్, ఈఎస్ఐ, వేజ్ స్లిప్పు, బ్యాంకు చెల్లింపులపై సమగ్ర పరిశీలన అవసరమన్న చర్చ జరుగుతోంది. కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో వేతన చెల్లింపులతో పాటు పీ,ఎఫ్, ఈ,ఎస్, ఐ, వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది అత్యంత కీలకమైన అంశం. ఇందుకోసం హాజరు రిజిస్టర్, వేజ్ రిజిస్టర్, వేతన స్లిప్పు, బ్యాంకు ఖాతాల్లో జమ అయిన మొత్తాలు, పీఎఫ్- ఈఎస్ఐ చెల్లింపుల చలాన్లను పరస్పరం సరిపోల్చి చూడాల్సిన అవసరం ఉంది. రికార్డుల్లో ఒకటి.. వాస్తవంలో మరొకటా? ఒక కార్మికుడు నెలంతా పనిచేసినట్లు హాజరులో నమోదై ఉంటే, అదే కాలానికి సంబంధించిన వేతనం పూర్తిగా బ్యాంకు ఖాతాలో జమ అయిందా? వేజ్ స్లిప్ లో చూపిన మొత్తం, వాస్తవంగా అందిన మొత్తంతో సరి పోతుందా? పీఎఫ్, ఈఎస్ఐ పేరుతో చూపిస్తున్న మొత్తాలు సంబంధిత ఖాతాల్లో నిజంగా జమ అవుతున్నాయా? అన్నది పరిశీలించాల్సిన ప్రశ్న. అదేవిధంగా కార్మికుల హాజరు సంఖ్యకు అను గుణం గానే వేతన బిల్లులు రూపొందు తున్నాయా? బిల్లుల్లో చూపిన కార్మికుల సంఖ్య, వాస్తవంగా విధుల్లో ఉన్న కార్మికుల సంఖ్యతో సరిపోతుందా? అన్న అంశాలపై కూడా అధికారులు దృష్టి సారిం చాల్సిన అవసరం ఉంది. నిబంధనలు ఉన్నా.. పర్యవేక్షణ ఎంతవరకు? కాంట్రాక్ట్ వ్యవస్థలో కార్మికుల హక్కుల పరిరక్షణకు నిబంధనలు ఉన్నప్పటికీ, వాటి అమలు క్షేత్ర స్థాయిలో ఎలా జరుగుతోందన్నదే అసలు ప్రశ్న. కేవలం కాగితా లపై రికార్డులు ఉండటం కాకుండా, కార్మికుడి చేతికి చేరిన వేతనం, అతని పేరుతో జమ అయిన పీఎఫ్, 2 ఈఎస్ ఐ ప్రయోజనాలు వాస్తవంగా అందు తున్నాయా? అన్నదే పర్యవేక్షణకు కొలమానం కావాలి. సమగ్ర ఆడిట్ చేస్తే వాస్తవాలు వెలుగులోకి! హెచ్పీసీఎల్ పరిధిలోని సంబంధిత కాంట్రాక్టర్లకు చెందిన గత కొన్ని నెలల హాజరు రిజిస్టర్లు, వేజ్ రిజిస్టర్లు, బ్యాంకు స్టేట్మెంట్లు, వేజ్ స్లిప్పు, పీఎఫ్- ఈఎస్ఐ చలాన్లు, కార్మికుల వాస్తవ హాజరు వంటి రికార్డులను ఒకేసారి పరిశీలిస్తే అను మానాలకు తావులేకుండా వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది. కార్మికుడి చెమటకు దక్కాల్సిన ప్రతి రూపాయి అతని ఖాతాలోకే చేరాలి. పీఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కులు కాగితాలపై కాకుండా వాస్తవంగా అందాలి. అందుకే ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీ నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కార్మిక వర్గాలు కోరుతున్నాయి.

# ప్రతిపాదిత బొగ్గు గని డిపిఆర్ వెంటనే ప్రకటించాలి






చింతలపూడి (రేచర్ల) ఆగస్టు 28, నేటి శుభోదయ ప్రతిపాదిత బొగ్గు గని (యు.సి.జి )కి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు (డిపిఆర్) ప్రకటించాలని, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తగవని, ప్రజా సంపదను రిలయన్స్ కంపెనీకి ఏ విధంగా కట్టబెడతారని, బొగ్గు ఆధారిత గ్యాస్ ఉత్పత్తిపై వాస్తవ విషయాలు ప్రజలకు, రైతులకు తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం చింతలపూడి మండలం రేచర్ల లోని గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ పాయింట్ సమీపంలో ప్రతిపాదిత బొగ్గు గని ప్రాంత రైతులు,ప్రజల సమావేశం నిర్వహించారు. రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశానికి కె.శరత్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం బొగ్గు గని పరిశోధన కోసం గత 40 సంవత్సరాల క్రితం వేసిన బోరును రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పరిశీలించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లక్షల కోట్ల విలువ కలిగిన ప్రజా సంపదను రిలయన్స్ కంపెనీకి ఏ విధంగా కట్టబెడతారని ప్రశ్నించారు. ప్రతిపాదిత బొగ్గు గని ప్రాంతంలో రైతులు,ప్రజల అభిప్రాయాలు సేకరించకుండా రిలయన్స్ కంపెనీ బొగ్గు ఆధారిత గ్యాస్ ఉత్పత్తి చేస్తుందని ప్రభుత్వాలు ప్రకటించడం దుర్మార్గమని విమర్శించారు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని పంటలకు నష్టం కలిగించే పద్ధతుల్లో ప్రభుత్వాలు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. గ్రామసభలు జరిపి వాస్తవ విషయాలను ప్రజలకు, రైతులకు తెలియజేయాలని కోరారు. బొగ్గు గని (యు సి జి ) డి పి ఆర్ వెంటనే ప్రకటించాలి. ప్రజా సేకరణ చేయాలి. గ్రామసభలు నిర్వహించాలి. వాస్తవ విషయాలు,ప్రజలకు రైతులకు తెలియజేయాలి. బలవంతపు భూసేకరణకు అంగీకరించం. బలవంతంగా భూములు లాక్కోవద్దు.

# వాసుపల్లి కార్యాలయంలో మాజీ సీఎం జగనన్న పెళ్లిరోజు వేడుకలు..

విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 28 మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతుల పెళ్లిరోజు వేడుకలు దక్షిణ వైసిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కేక్ కటింగ్ చేశారు. దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి, విద్య వైద్యానికి పెద్దపీట వేసిన తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి, భారతమ్మ దంపతుల దాంపత్య జీవితం ఐదు కోట్ల ప్రజల ఆశీస్సులతో సంతోషంగా జీవించాలని కోరారు. శ్రీ కనకమహాలక్ష్మి, సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో మళ్లీ పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్సిపి మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. అంధకారంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి మళ్లీ పండుగ రోజులు వస్తాయని, 2029 ఎన్నికల్లో , అలాగే స్థానిక ఎన్నికల్లో వైయస్సార్సీపీ సత్తా చాటుతుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్స్ నీలపు సర్వేశ్వర రెడ్డి, దస్మాంతుల మాణిక్యాలరావు, దొడ్డి బాపు ఆనంద్, పిన్నింట్ల రాజారెడ్డి,ముజీబ్ ఖాన్, జిల్లా మత్స్యకార ప్రెసిడెంట్ రాజు,స్టేట్ నాయాకులు పత్త్రిరిపిల్లి రాము, మాజీ కార్పొరేటర్ పద్మనాభ అమ్మాజీ, పత్త్రిరిపిల్లి లక్ష్మి, స్టేట్ మహిళా విభాగం సెక్రెటరీ షబీర బేగం, స్టేట్ అంగన్వాడి వింగ్ జనరల్ సెక్రెటరీ సలాది భాను,సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ, సౌత్ వాలంటరీ విభాగం ప్రెసిడెంట్ కడవల నాగమణి,జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ నీలపు లక్ష్మి,వార్డ్ నాయాకులు బురల చిన్న, అంబటి అప్పలరాజు,



మాడుగుల నారాయణమూర్తి, వార్డ్ మహిళా ప్రెసిడెంట్స్ చెలపల్లి జ్యోతి, రోజా, రమణి,గాలి పార్వతి,వలిశెట్టి లక్ష్మి, రఘానీ, అన్నపూర్ణ నాయిర్,చుక్కా ఈశ్వరి, కోసేట్టి దేవి,మణి, మీనా, బుర్రలు అరుణా,జ్యోతి, మౌలేష్, దక్షిణ నియోజకవర్గ మహిళా నాయకులు దక్షిణ వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పాలువాయి భానుమతి రామకృష్ణ విగ్రహం ఆవిష్కరణ శుభపరిణామం



ఒంగోలు, నేటి శుభోదయ ::: ఒంగోలు మున్సిపాలిటీ 150 సంవత్సరాల వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లాకు చెందిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను స్థానిక కిమ్స్ హాస్పిటల్ సెంటర్ బైపాస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం శుభపరిణామమని ఆల్ ఇండియా కళారంగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ గాయని డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ అన్నారు. ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సహకారం కూడా అభినందనీయమని కమిటీ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ వేడుకలు భానుమతి రామకృష్ణ 101వ జన్మదినోత్సవ వేడుకలకు కళాభిమానులు, సాహితీవేత్తలు, సినీ అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు

# యాడికిలో వైభవంగా శ్రీ రాఘవేంద్ర స్వామి 355వ ఆరాధనా మహోత్సవాలు





యాడికి ఆగస్టు 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారం బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాఘవేంద్ర కాలనీ గల రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామివారి 355వ ఆరాధనా మహోత్సవాలు (యాడికిలో 5వ వార్షికోత్సవం) ఆగస్టు 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దిగ్విజయ విద్యాసింహాసనాధీశ్వరులైన శ్రీ పరమపూజ్య శ్రీ 1008 సుజ్ఞానేంద్ర తీర్థ శ్రీపాదులవారి ఆజ్ఞానుసారముగా ఈ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వేడుకల్లో భాగంగా ఆగస్టు 29న (శనివారం) పూర్వారాధన, 30న (ఆదివారం) మధ్యారాధన మరియు 31న (సోమవారం) ఉత్తరారాధన వేడుకలు జరగనున్నాయి. ఉదయం 5-00 గంటలకు నిర్మల్య విసర్జన, వేదపారాయణంతో వేడుకలు ప్రారంభమవుతాయి. 7-00 గంటలకు అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకము, పురుషసూక్త విధానమున పంచామృతాభిషేకాలు, విశేష అలంకారాలు నిర్వహిస్తారు. అనంతరం 9-00 గంటలకు పాదపూజ, తులసి అర్చన, హస్తోదకము, మహామంగళహారతి మరియు తీర్థప్రసాద వినియోగం ఉంటుంది. మధ్యాహ్నం 1-00 గంటకు భక్తులకు విశేష అన్న సంతర్పణ కార్యక్రమం, సాయంత్రం 5-00 గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవము, ఆ తర్వాత మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ పావన వేడుకల్లో భక్తులందరూ విశేషంగా పాల్గొని, తమ శక్తిమేర విరాళాలు అందించి గురురాజుల అనుగ్రహానికి వేడుకలు జరగనున్నాయి. ఉదయం 5-00 గంటలకు నిర్మల్య విసర్జన, వేదపారాయణంతో వేడుకలు ప్రారంభమవుతాయి.రాఘవేంద్ర కాలనీ గల రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామివారి 355వ ఆరాధనా మహోత్సవాలు (యాడికిలో 5వ వార్షికోత్సవం) ఆగస్టు 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దిగ్విజయ 7-00 గంటలకు అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకము, పురుషసూక్త విధానమున పంచామృతాభిషేకాలు, విశేష అలంకారాలు నిర్వహిస్తారు. అనంతరం 9-00 గంటలకు పాదపూజ, తులసి అర్చన, హస్తోదకము, మహామంగళహారతి మరియు తీర్థప్రసాద వినియోగం ఉంటుంది. మధ్యాహ్నం 1-00 గంటకు భక్తులకు విశేష అన్న సంతర్పణ కార్యక్రమం, సాయంత్రం 5-00 గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవము, ఆ తర్వాత మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ పావన వేడుకల్లో భక్తులందరూ విశేషంగా పాల్గొని,పాత్రులు కావాలని శ్రీ రాఘవేంద్రస్వామి సేవా ట్రస్ట్ ప్రతినిధులు కోరారు